కలెక్టరేట్‌లో కలెక్టర్ అనురాగ్ జయంతి చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న అదనపు కలెక్టర్ భీమ్యానాయక్

ఉత్తమ సేవలకు ప్రశంస

జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులకు కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం ప్రశంసా పత్రాలు అందించారు. ఈ క్రమంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో ముప్పన్నెల జెండాను ఎగురవేసిన అనంతరం అధికారులకు ప్రశంసా పత్రాలు అందించి సన్మానించారు.

– రాజన్న సిరిసిల్ల జనవరి 26 (నమస్తే తెలంగాణ)

మదినిండా.. ముప్పన్నెల జెండా

- వాడవాడలా రెపరెపలాడిన తిరంగ జెండా
- మహనీయుల వేషధారణలతో విద్యార్థుల ర్యాలీ
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఘనంగా గణతంత్ర వేడుకలు

సిరిసిల్ల టౌన్: గాంధీచౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

గాంధీ చౌక్: కోర్టులో జెండా ఆవిష్కరణ చేస్తున్న జిల్లా జడ్జి ఎన్.ప్రేమలత

గంభీరావుపేట: సింగిల్ విండో కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో కొండూరి రవీందర్‌రావు

ముస్తాబాద్: మండల కేంద్రంలోని సెస్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి

వేములవాడ/సిరిసిల్ల టౌన్/గాంధీ చౌక్/సిరిసిల్ల/గంభీరావుపేట/ఎల్లారెడ్డి పేట/ఇల్లంతకుంట/ ముస్తాబాద్/ వీర్నపల్లి/వేములవాడ రూరల్/ కోనరావుపేట/ రుద్రంగి/చందుర్తి, జనవరి 26: జిల్లా కేంద్రంలో శుక్రవారం ముప్పన్నెల జెండా రెపరెపలాడింది. గణతంత్ర వేడుకలను పట్టణంలోని రాజకీయ పార్టీలు, కుల, కార్మిక, స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. గాంధీచౌక్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ కార్యాలయంలో చైర్మన్ చిక్కాల రామారావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అయాజ్, రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలగొండ రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, సెస్ డైరెక్టర్లు దార్నం లక్ష్మీనారాయణ, దిడ్డి రమాదేవి పాల్గొన్నారు. ఆర్టీవో కొండల్‌రావు కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లా కోర్టులో జడ్జి ప్రేమలత, సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ, జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడి లక్ష్మణ్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

> జిల్లా వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ముప్పన్నెల జెండాను ఎగురవేశారు. మహనీయుల వేషధారణలో చిన్నారులు వీధుల్లో ర్యాలీలు తీశారు. అలాగే పలు విద్యాసంస్థల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కాగా, సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకలకు కలెక్టర్ అనురాగ్ జయంతి హాజరై, ముప్పన్నెల జెండాను ఎగురవేశారు. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రశంసాపత్రాలు అందించారు.
>
> – రాజన్న సిరిసిల్ల, జనవరి 26 (నమస్తే తెలంగాణ)

- తంగళ్లపల్లిలో ఎంపీడీవో లచ్చాలు,తహసీల్దార్ వెంకటలక్ష్మి జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ పడిగెల మానస, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, సింగిల్‌విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, బీఆర్ ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి ఉన్నారు.
- గంభీరావుపేటలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, ఎంపీపీ వంగ కరుణ, తహసీల్దార్ భూపతి, ఎంపీడీవో శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ నారాయణరావు, ఎస్ఐ రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ హన్మంతరెడ్డి, సర్పంచ్ శ్రీధర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్ జెండాను ఆవిష్కరించారు.
- ఎల్లారెడ్డిపేటలో ఎంపీడీవో చిరంజీవి, తహసీల్దార్ రామచంద్రం, ఏవో భూమ్‌రెడ్డి, సీఐ శశిధర్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఇక్కడ ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, వైస్ ఎంపీపీ భాస్కర్, సెస్ డైరెక్టర్ కృష్ణహరి పాల్గొన్నారు.
- ఇల్లంతకుంటలో తహసీల్దార్ జావిద్ అక్బర్, ఎంపీవో మీర్జా, ఎస్ఐ దాస సుధాకర్, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. గాలిపెల్లి ప్రభుత్వ పాఠశాలలో టీచర్ హరికృష్ణారెడ్డి రూ.6 వేల విలువైన బహుమతులు అందజేశారు.
- ముస్తాబాద్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, తహసీల్దార్ గణేశ్, ఎంపీడీవో రమాదేవి, ఏవో వెంకటేశ్, ఎస్ఐ శేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు తన్నీరు బాపురావు, అన్నం రాజేందర్‌రెడ్డి, పోతుగల్ ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, పీహెచ్‌సీలో డాక్టర్ గీతాంజలి జాతీయ పథకాన్ని ఎగురవేశారు. వేడుకల్లో ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య పాల్గొన్నారు.
- వీర్నపల్లిలో తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో నరేశ్‌కుమార్, ఎస్ఐ రమేశ్, ఏఎంసీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇక్కడ జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు ఎడ్ల సాగర్, నాయబ్ తహసీల్దార్ ఎల్సాని ప్రవీణ్ ఉన్నారు.
- వేములవాడలో న్యాయమూర్తి రవీందర్, మున్సిపల్ కమిషనర్ ఆన్వేశ్, రాజన్న ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, ఆర్డీవో మధుసూదన్, డీఎస్పీ నాగేంద్రాచారి, పట్టణ సీఐ కరుణాకర్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, ఎంపీడీవోలు శ్రీధర్, రాంరెడ్డి, తహసీల్దార్లు మహేశ్, సుజాత, పశు వైద్యాధికారి ప్రశాంత్‌రెడ్డి, వేములవాడ సింగిల్ విండో చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, ఏవో బన్నాజీ, అగ్రహారం డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల్ జెండాను అవిష్కరించారు.వేడుకల్లో ఎంపీపీ వజ్రమ్మ, బండ మల్లేశం, జడ్పీటీసీ రవి, వైస్ ఎంపీపీ కవిత పాల్గొన్నారు.
- కోనరావుపేటలో తహసీల్దార్ విజయ్ ప్రకాశ్‌రావు, ఎంపీడీవో రామకృష్ణ, ఎస్ఐ దువ్వాల ఆంజనేయులు, వైద్యాధికారి వేణుమాధవ్, సెస్ ఏఈ దివ్య జెండాను ఆవిష్కరించారు.
- రుద్రంగిలో ఎంపీపీ గంగం స్వరూపరాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, ఎంపీడీవో శంకర్, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ఏఎంసీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సర్పంచ్ తర్రె ప్రభలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇక్కడ వైస్ ఎంపీపీ భూమయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి ఉన్నారు.
- చందుర్తిలో ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏవో దుర్గరాజు, ఎంపీపీ బైరగోని లావణ్య, జడ్పీటీసీ నాగం కుమార్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, పీహెచ్‌సీ వైద్యాధికారి సంపత్, పశువైద్యాధికారి నితిన్ కుమార్ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వేములవాడ: రాజన్న ఆలయంలో జెండాను అవిష్కరిస్తున్న ఈవో కృష్ణప్రసాద్

వేములవాడ: డీఎస్పీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న డీఎస్పీ నాగేంద్రాచారి

సిరిసిల్ల టౌన్: ఫుడ్ ఫెస్టివల్ స్టాల్‌ను సందర్శిస్తున్న కలెక్టర్ అనురాగ్ జయంతి, జడ్పీ చైర్‌పర్సన్ అరుణ

కొత్తచెరువు బండ్‌లో ఆకట్టుకున్న వేడుకలు

సిరిసిల్ల టౌన్, జనవరి 26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొత్త చెరువు బండ్‌లో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సాంస్కృతిక సంబురాలు అలరించాయి. జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, కలెక్టర్ అనురాగ్ జయంతి ముఖ్యఅతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, పాటలు వీక్షకులను అలరించాయి. దేశ భక్తి గీతాలు, జానపద గేయాలు పర్యావరణంపై అవగాహన కల్పించే, తెలంగాణ బోనాలు, దైవ భక్తి పాటలతో హోరెత్తించారు.

'మిల్లెట్ ఫుడ్ ఫెస్ట్..'

కొత్త చెరువు బండ్‌పై ఏర్పాటుచేసిన 'మిల్లెట్ ఫుడ్ ఫెస్టివల్' ఆకట్టుకున్నది. సకినాలు, గారెలు, పోలెలు, రాగి లడ్డూలు, జావ, బబ్బెర గుడాలు, అరిసెలతో పాటు మిల్లెట్ వంటకాలను ప్రజలు ఆసక్తిగా రుచి చూశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఐసీడీఎస్ ఉద్యోగులతో పాటు విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, అదనపు కలెక్టర్ పూజారిగౌతమి, ట్రైనీ ఎస్పీ రాహుల్‌రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఆర్డీవో అనంద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అయాజ్, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల టౌన్: కొత్త చెరువు బండ్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థిని

రుద్రంగి: సెస్ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సెస్ డైరెక్టర్ గంగారాం

పారదర్శకతతో విధులు నిర్వర్తించాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, జనవరి 26: రాజ్యాంగం కల్పించిన చట్టం ప్రకారం పారదర్శకతతో ధనిక, పేద అనే తేడా లేకుండా విధులు నిర్వర్తిస్తూ అందరిని సమానంగా చూడాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందికి సూచించారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని జిల్లా పోలీస్ కార్యాలయం, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీవో ఆఫీస్‌లో ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనుల ఫలితమే నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛ వాయువులను ఆస్వాదిస్తూ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకొంటున్నామన్నారు. తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా గుర్తింపు సాధించిందని గుర్తు చేశారు. అనంతరం సేవ పతకాలు పొందిన పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించి వారికి సేవా పతకాలు అందించారు. ఇక్కడ ట్రైనీ ఐపీఎస్ రాహుల్‌రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు, ఆర్ఐలు, సీఐలు, ఎస్ఐలు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

చందుర్తి: జెండాను ఎగురవేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల్ల అంబాసిడర్‌గా మారాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, జనవరి 26: విద్యార్థి హేమంత్ సిరిసిల్లకు అంబాసిడర్‌గా మారాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్లలోని గ్రంథాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాల విద్యార్థి జక్కని హేమంత్ తయారుచేసిన పవర్ లూం క్లాత్ ఫోల్డింగ్ మిషన్‌ను ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత కార్మిక కుటుంబాల్లో అత్యున్నత ప్రతిభ దాగి ఉన్నదనే దానికి నిదర్శనమే హేమంత్ తయారుచేసిన పరికరమన్నారు. జిల్లా, రాష్ట్ర అధికారులతో మాట్లాడి ప్రభుత్వం ద్వారా హేమంత్‌కు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. హేమంత్‌ను ప్రోత్సహించిన కుటుంబ సభ్యులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ పురుషోత్తం, ఉపాధ్యాయుడు శంకర్‌గౌడ్, హేమంత్ కుటుంబ సభ్యులు జక్కని సుధాకర్, రామకృష్ణ, నరేశ్ ఉన్నారు.

జెండాను ఎగురవేసిన ఆది శ్రీనివాస్

చందుర్తి/సిరిసిల్ల టౌన్/వేములవాడ రూరల్, జనవరి 26: చందుర్తి మండలంలోని రాజీవ్ చౌక్ వద్ద, జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. వేములవాడ మార్కెట్ కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

28న బీఆర్ఎస్ సర్వసభ్య సమావేశం

- హాజరు కానున్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మాట్లాడుతున్న తోట ఆగయ్య

రాజన్న సిరిసిల్ల జనవరి 26 (నమస్తే తెలంగాణ): సిరిసిల్ల నియోజకవర్గ బీఆర్ఎస్ సర్వసభ్య సమావేశం ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే సర్వసభ్య సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై పార్లమెంట్ ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తారని చెప్పారు. శుక్రవారం పార్టీ ముఖ్య నాయకులతో తోట ఆగయ్య సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వసమావేశానికి గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని కమిటీల సభ్యులు, సాధారణ, క్రియాశీల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశం ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగుతుందన్నారు. సమావేశంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, పార్టీ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, టీఎస్‌టీపీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, నాయకుడు బొల్లి రాంమోహన్, జడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన నిలదీస్తాం

- కేటీఆర్‌ను విమర్శించే అర్హత లేదు: బీఆర్ఎస్ నాయకులు

విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడ, జనవరి 26: వేములవాడ రాజన్నను దర్శించుకున్న సమయంలో మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడిన మాటలను పూర్తిగా ఖండిస్తూ ప్రజల పక్షాన నిలదీస్తామని కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, బీఆర్ఎస్ యువ నాయకుడు వెంగళ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ చౌక్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులను ప్రజల పక్షాన నిలబడి, హామీలను నిలదీసి అడుగుతామన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలను వక్రీకరించి మాట్లాడడం సరికాదన్నారు. తెలంగాణ ఉద్యమంలో కొట్లాడిన, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యమైన కేటీఆర్‌ను విమర్శించే హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. సమావేశంలో కౌన్సిలర్ కుమార్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, బాబున్, నాయకులు రామతీర్థపు రాజు, మల్లేశం, కనకయ్య, రవి, హన్మాండ్లు, అనిల్, బాబా, ప్రేమ్ చారి, రమణారెడ్డి, తుమ్మల దిలీప్ తదితరులు ఉన్నారు.

పోటెత్తిన భక్తజనం

- రాజన్న సన్నిధిలో 70వేలకు పైగా భక్తులు

ఆలయంలో ముందు భాగంలో భక్తులు

వేములవాడ జనవరి 26: మేడారం జాతర సమీపిస్తున్నందున వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం భక్తులతో పోటెత్తింది. సమ్మక్క–సారలమ్మ జాతరకు వెళ్లే ముందుగా రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీ. ఈ శుక్రవారం వేకువజాము నుంచే భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించి కోడెమొక్కు తీర్చుకున్నారు. స్వామివారి దర్శనం కోసం క్యూలో గంటల తరబడి నిలబడ్డారు. భక్తిశ్రద్ధలతో పల్లకీ సేవలు, పెద్దసేవలు, కల్యాణాల మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ ఆర్జిత సేవల ద్వారా రాజన్నకు సుమారు రూ.27లక్షల ఆదాయం సమకూరగా, స్వామవారిని సుమారు 70వేలకు పైగా భక్తులు దర్శించుకున్నారని ఆలయ అధికారులు వెల్లడించారు. కాగా, రాజన్న అనుబంధ దేవాలయాలు కూడా రద్దీ నెలకొన్నది.

పాఠశాలలో కొండ చిలువ కలకలం

ఎల్లారెడ్డిపేట, జనవరి 26: అగ్రహారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో అకస్మాత్తుగా కొండ చిలువ కలకలం సృష్టించింది. శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించిన అనంతరం చిన్నారులు ఆడుకుంటుండగా కొండ చిలువ రావడంతో చిన్నారులు భయంతో కేకలు పెట్టారు. దీంతో గ్రామస్తులు కొండ చిలువను కర్రతో కొట్టి చంపారు. పక్కనే నర్సరీ ఉండడంతో పాములు, తేళ్లు వస్తున్నాయని అధికారులు సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరారు.

ముస్తాబాద్‌లో హైమాస్ట్ లైట్ ప్రారంభం

ముస్తాబాద్, జనవరి 26: ప్రభుత్వం మంజూరు చేసే ప్రతి పథకం ప్రజల సంపూర్ణ సహకారంతోనే పూర్తయి ఫలితాలు ఇస్తుందని ఎంపీపీ జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కేసీఆర్ నగర్ కాలనీలో మైసమ్మ గుడి దగ్గర మండల పరిషత్ కో ఆప్షన్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను సర్పంచ్ గాండ్ల సుమతితో కలిసి ప్రారంభించారు. అనంతరం మండల కో–ఆప్షన్ సభ్యుడు షాదుల్ పాషా ప్రజా ప్రతినిధులను సన్మానించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, నాయకులు బత్తుల అంజయ్య, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన టౌన్ సీఐ రఘుపతి

తెలంగాణ చౌక్, జనవరి 26: ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను సిరిసిల్ల టౌన్ సీఐ బి రఘుపతి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు సిరిసిల్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటిసారిగా కలిసి పూలమొక్కను అందజేశారు. టౌన్ సీఐకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఇల్లంతకుంట, జనవరి 26: మండల కేంద్రంలో ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులను ఎంపీపీ అభినందించి, ధ్రువీకరణ పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐ దాస సుధాకర్, మండల వైద్యాధికారి డాక్టర్ శరణ్య పాల్గొన్నారు.

మండలదీక్ష తీసుకున్న శివస్వాములు

వేములవాడ టౌన్, జనవరి 26: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయ కళాభవన్‌లో శుక్రవారం దాదాపు 300 మంది శివదీక్షాపరులు మండల దీక్ష తీసుకున్నారు. మొదట ఆలయ అర్చకులు ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల దీక్ష 41 రోజులు ఉంటుందని గురుస్వాములు వాసాల మర్రి గోపి, తమ్మల భీమన్న(సంతోష్) తెలిపారు. శివదీక్షలలో అర్ధమండల దీక్ష కూడా ఉంటుందని, ఫిబ్రవరి 14వ తేదీ (బుధవారం) వసంతపంచమి రోజున కూడా ఈ దీక్షను తీసుకోవచ్చని, ఆ రోజే దీక్షకు చివరి రోజు అని తెలిపారు.

స్కూల్ గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

కోనరావుపేట, జనవరి 26: కొలనూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయానికి పూర్వ విద్యార్థులు మామిండ్ల దశరథం, కట్కూరి సంతోశ్, ఏగుర్ల తిరుపతి, సుద్దాల శ్రీనివాస్, చందులాల్ రూ.5వేలు విరాళం అందజేశారు. వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారుతెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

తెలుగులో ఉచిత ఖుర్‌ఆన్ కొరకు
ఫోన్ చేయండి
1800 572 3000
సమస్యలన్నిటికీ పరిష్కారం దైవసందేశం ద్వారానే సాధ్యం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194